# కరోనా కలిపిన జంట

సాయంత్రం 4. 30 అయ్యింది ప్రభాకర్ మధ్యాహ్నం పడుకుని లేచి భార్య చేతి టీ కోసం ఎదురు చూస్తున్నాడు. ఇంతలో ప్రమీల ఇద్దరికీ టీ తీసుకుని వచ్చింది. ఇద్దరు కూర్చుని టీ తాగుతూ ఏవో పిచ్చాపాటి మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. మాటలలో ప్రమీల ఆ రోజు ఉదయం వాళ్ళ అమ్మాయి ఫోన్ చేసిన విషయం గురుతుతెచ్చుకుని బాధపడసాగింది. పెళ్ళై పూర్తిగా నాలుగు సంవత్సరాలు అయినా కాలేదు ఇంతలోనే ఇద్దరు ఇలా విడిపోవాలి అనుకోవడం ఏమిటండి విచిత్రం కాకపోతే అంది, ఇంతలో భర్త ప్రభాకర్ అందుకొని ఏమిచేస్తాం బాధపడకు. మనము వెళదామని అనుకొన్నాము కదా నేరుగా వెళ్లి ఇద్ధరితో మాటలాడి సద్ది చెపితే అన్ని సద్దుకొంటాయి అంతే అన్నాడు. ప్రభాకర్ ప్రమీల వాళ్ళ అమ్మాయి అల్లుడు అయిన అపర్ణ ఆదిత్య వాళ్ళ రెండేళ్ల అబ్బాయి మనోజ్ పూణే లో ఉంటారు. అపర్ణ ఆదిత్య ఇద్దరు సాఫ్టువేరు ఉద్యోగాల్లో ఎవరికీ వారు బిజీగా జీవితాలు గడుపుతున్నారు. ఈ మధ్య పని ఒత్తిడి పెరగడం వలన కాసేపుకూడా కలిసి గడపడానికి సమయం దొరకక ఇద్ధరి మధ్య దూరం పెరిగి పోయింది. ఆఫీసులో కొత్త బాధ్యత వలన ఒత్తిడి పెరిగి వారాంతరాల్లో కూడా పని చేయడం మొదలు పెట్టాడు ఆదిత్య. ఈ ఒత్తిడి వలన మాససిక శాంతి ని కోల్పోయి ఇంటిలోకూడా చికాకుగ పరాకుగా ఉండడం మొదలు పెట్టాడు. ఎప్పుడైనా మనసైతే పిల్లాడితో కాసేపు ఆడుకుంటాడు. అటు అపర్ణ పరిస్థితి మరి ఇంత ఘోరం కాకపోయినా రమారమి ఇలానే ఉంది ప్రొదున్నే వంట మనిషి వచ్చి వంట చేసి వెళ్ళిపోతుంది. ప్రతి రోజు తొమ్మిదింటికల్లా తాను రెడీ అయ్యి బాబుని కూడా రెడీ చేసుకుని ఇద్దరు ఇంటినుంచి బయలుదేరుతారు దారిలో బాబును డే కేర్ లో వదిలిపెట్టి తాను ఆఫీస్ కి వెళ్ళిపోతుంది. ఆదిత్య తనదారిన తాను లంచ్ బాక్స్ పుచ్చుకొని కారులో ఆఫీసు కి వెళ్ళిపోతాడు ఇలా యాంత్రికంగా రోజులు గడిచిపోతున్నాయి. చైనా దేశం నుంచి మదలైయి ప్రపంచం మొత్తం విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ చివరికి భారత దేశం చేరుకుంది మెల్లమెల్లగా అక్కడక్కడా కొన్ని ప్రాంతాలలో కేసులు నమోదు అవ్వడం మొదలైయాయి పరిస్థితి పూర్తిగా విషమించి చేయి దాటకముందే దేశప్రధాని గారు దేశం మొత్తం లాక్ డౌన్ ప్రకటించారు. దెబ్బకి మొతం దేశం స్తంభించింది. ఇటు ఆదిత్య అపర్ణ కూడా ఇంటినుంచి పని చేయడం మొదలు పెట్టారు. అప్పటిదాకా ఎవరికీ వారు అన్నటు ఉన్నవారు కాస్త కలిసి సమయం గడపడం మొదలు పెట్టారు మొదటిరోజున ఆఫీసుపని ఇంకా అంతగా లేకపోవడంతో ఇద్ధరికీ ఏమి చేయాలో అర్ధం కాలేదు.

అసలు ఒకరికి ఒకరు ఎదురుపడడం కూడా కష్టం అనిపించింది. ఇంతలో అపర్ణ వాళ్ళ అమ్మ ప్రమీల దగ్గరి నుంచి ఫోను వచ్చింది.

అపర్ణ: హలో అమ్మ ఎలాఉన్నారు ?

అమ్మ: బాగానే ఉన్నాం రా ఇదిగో ఈ వెధవ లాక్ డౌన్ వలన మా ప్రయాణం ఆగి పోయినది, అది చెప్పడానికే ఫోను చేశాను

అపర్ణ: పర్వాలేదులే అమ్మ, లాక్ డౌన్ తరువాతే చూదాం లే

అమ్మ: చంటిగాడికి డే కేర్ లేదుకదా వాడిని జాగ్రత్త గ చూసుకో, ఎక్కడి కి వెళ్ళకండి, నువ్వూ అల్లుడు గారు జాగ్రత్తా .

అపర్ణ: అలాగే అమ్మ, నువ్వు నాన్న జాగ్రత్తా

అక్కడితో ఫోన్ మాట్లాడడం ముగిసింది. ఇంతలో ఆదిత్య వచ్చి మన ఇంటికి ఏమైయినా వస్తువులు కావాలా అన్ని ఒక్కసారి చూసి చెబితే నేను వెళ్లి తీసుకుని వస్తాను అన్నాడు. సరే అలాగే చూసి చెబుతాను అంది. ఇలా మెల్లమెల్లగా అన్నిటిని కలిసి చేసుకువడం మొదలుపెట్టారు. వంట మనిషి రాకపోవడం తో అపర్ణ తానే వండటం మొదలు పెట్టినది. ఆ రోజు మధ్యాహ్నం భోజనానికి కూర్చున్న ఆదిత్య మొదటి ముద్ద నోటిలో పెట్టగానే "వావ్ ఇన్ని రోజులనుంచి కోమాలో ఉన్న నా నాలుకకి జీవం వచ్చింది" అన్నాడు. ఆ ఉపమానం అపర్ణకి అర్ధం కాక ఎదో నాకు వచ్చినట్టు నేను వండాను అంది. అలాకాదోయ్ చాలా అద్భుతంగా ఉంది వంట అని నా ఉద్దేశం చాల రోజుల తరువాత ఇలాంటి భోజనం చేస్తున్న అన్నాడు దానితో అపర్ణ మొహం వేయి దీపకాంతులవలె వెలిగి పోయింది మెల్లమెల్లగా ఇంటిలో ఉంటూ పనిచేసుకోవడానికి ఒక దిన చర్య ఏర్పాటు అయింది. ఇద్దరు పని చేసుకుంటూ బాబుని ఆడించుకుంటూ ఇన్నిరోజులు వాడి ముద్దు ముద్దు మాటలు ఆటలు అన్ని ఎంత మిస్ అయ్యామో అని బాధ పడ్డారు ఒక రోజు ఆదిత్య కూరలు సరుకులు తేవడానికి బయటకి వెళ్ళినప్పుడు అపర్ణకి ఏంతో ఇష్టమైన చాక్లేట్ (పెళ్ళికి ముందు అపర్ణని కలవడానికి వెళ్లిన ప్రతీ సారి తప్పకుండ పట్టుకుని వెళ్ళేవాడు ) తీసుకువచ్చి ఇచ్చాడు అది చుసిన అపర్ణ చాల ఆనందపడి నీకు ఇంకా గురుతుందా అని అడిగింది అసలు మరిచిపోతే కదా అన్నాడు ఆదిత్య. భోజనం తరువాత ఇద్దరు ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఆ చాక్లేట్ మాధుర్యాన్ని అనుభవించారు. సాయంత్రం వాళ్ళ అపార్టుమెంట్ లోనే కిందవున్న ప్లే ఏరియా కి బాబుని తీసుకునివెళ్లి వాడు ఆడుకుంటూ ఉంటే వీళ్లిద్దరు ఒక్కపుడు జరిగిన సంఘటనలు

నెమరు వేసుకునేవారు అలా మల్లి ఒకరికి ఒకరు దగ్గరవడం మొదలుపెట్టారు. ఇన్నిరోజులు ఉద్యోగాలవలన అసలు జీవితాలనే కోల్పోయిన విషయం వాళ్ళకి అర్ధం అవసాగింది మళ్లీ పెళ్లిఅయిన కొత్తలో ఎంత ఆనందంగా ఉండేవారో అలా జీవితాన్ని ఆస్వాదించడం మొదలుపెట్టారు. సమస్య అసలు వీరువురు కాదు ఉద్యోగంలో వస్తున్న పని ఒత్తిడి వలన కలిగిన చికాకులు పరాకులు,ఉద్యోగాల్లో కొత్తఎత్తులకి ఎదగాలన్న ఆకాంక్ష వలన అసలు జీవితంలో అతిముఖ్యమైన బంధాలు అనుబంధాల్ని మరిచిపోయామన్న సంగతి వాళ్ళకి అర్ధమైంది ఇలా ఇద్దరం బాగానే ఉన్నంకదా అసలు విడాకులకు ఎందుకు దరఖాస్తు చేద్దాం అనుకున్నాము అని ఇద్దరి మనసులలో ఒకే సారి ఆలోచన మొదలైనది. భర్తని వదలి ఉండాలని లేదు అపర్ణకి అలాగే ఆదిత్యకి కి కూడా అపర్ణ తోనే ఉండాలని ఉంది. తనతో చెప్పాలా వద్దా, చెబితే అసలు ఎలా చెప్పాలి అన్న తర్జన భర్జన మొదలైనది అపర్ణ మనసులో ఇక ఆగలేక ఆ రోజు సాయంత్రం ఎలాగైనా ఆదిత్యతో ఈ విషయం చెప్పాలని తనదగ్గరికి వెళ్ళగానే ఆదిత్య తనని దగ్గరికి తీసుకొని గట్టిగ కౌగలించుకుని అపర్ణ నిన్ను ఒక విషయం అడగనా అన్నాడు, ఊ అనింది అపర్ణ మనం విడాకులు తీసుకోవడం అవసరమా ఇలా ఒకరికి ఒకరై ఆనందగా ఉండిపోదాం అన్నాడు కాగల కార్యాన్ని గంధర్వులే చేసారనుకుని సరే అంది అపర్ణ ఆనందంగా. అపర్ణని గట్టిగ పట్టుకుని పైకెత్తి గిరగిరా తిప్పేసాడు. మరుసటిరోజు వాళ్ళ అమ్మ ఫోన్ చేసినప్పుడు అపర్ణ గొంతులోని ఆనందానికి కారణం ఏమిటా అని ఒక్క క్షణం ఆలోచించేలోపే అపర్ణ జరిగినది మొత్తం అమ్మకి చెప్పగానే ప్రమీల ఆనందానికి హద్దులు లేకుండ పోయాయి, సరే సరే ఇక ఉంటాను నాన్నకి కూడా చెబితే తనుకూడా ఆనంద పడతారు అని ఫోన్ పెట్టేసి ప్రభాకర్ కి జరిగినది అంతా చెప్పింది, హమ్మయ్య ఈ విచిత్రం ఎలా జరిగిందో తెలీదు కానీ మొత్తానికి దేవుడు మన మొర ఆలకించాడు అని సంతోషపడ్డాడు. ఎడారిలా ఎండుబారిన జీవితాలలో మళ్ళి ప్రేమ పువ్వులు వికసించడంతో వసంతకాలం తిరిగి వచ్చింది. ఆలా ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా వీరిద్దరి పాలిట ప్రేమ దేవత అయినది. ఆదిత్య అపర్ణ ఇద్దరు కలిసి థాంక్స్ టు కరోనా అనుకున్నారు.

ఇక కథ కంచికి మనం ఇంటికి.